# బ్యూటీ...ఉపాధి గ్యారంటీ...

**అందానికి ప్రాధాన్యం పెరుగుతోంది. చక్కగా, నాజూగ్గా కనిపించాలని ఆడ, మగ తేడా లేకుండా అందరూ కోరుకుంటున్నారు. లేటెస్ట్ హెయిర్ స్టైల్స్, హెర్బల్ ఫేస్ వాష్... యువతే కాదు మధ్య వయస్కులూ అందానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఊరూ,వాడా ప్రతిచోటా బ్యూటీషియన్ కేంద్రాలు వెలుస్తోన్నాయి. ఇప్పుడిది ఒక పరిశ్రమలా మారింది. సౌందర్య ఉత్పత్తుల అమ్మకాలు బాగా పెరిగాయి. అందుకే బ్యుటీషియన్ కోర్సు పూర్తి చేసి కార్పొరేట్ బ్యూటీ కంపెనీల్లో పని చేయొచ్చు. లేదంటే ఇల్లునే పరిశ్రమగా మార్చుకుని ఉపాధి పొందొచ్చు. అందుకే వంద శాతం ఉపాధి గ్యారెంటీ బ్యూటీ.**

సౌందర్య పరిశ్రమ విస్తరించడంతో... ఈ రంగంలో విద్యా, ఉద్యోగావకాశాలు పెరిగాయి. దాంతో ప్రభుత్వ సంస్థలతో పాటు అనేక ప్రైవేట్ సంస్థలు బ్యుటీషియన్ కోర్సులను అందిస్తున్నాయి. ఈ కోర్సు నేర్చుకోవడానికి అర్హత కన్నా.. ఆసక్తే ముఖ్యం.

## కోర్సులు... వివరాలు:

**సెట్విన్:** ఈ సంస్థ బ్యుటీషియన్, అడ్వాన్స్ బ్యుటీషియన్ కోర్సులను అందిస్తోంది. వీటిలో చేరటానికి టెన్త్ పాస్/ఫెయిల్ అర్హత. బ్యుటీషియన్‌లో త్రెడ్డింగ్, వేక్సింగ్, ఫేషియల్, మానిక్యూర్, పెడిక్యూర్, హెయిర్ కటింగ్ తదితర ప్రాథమిక కోర్సుల్లో శిక్షణ ఇస్తారు. ఫీజు రూ.1500. కాలవ్యవధి 3 నెలలు. అడ్వాన్స్‌డ్ బ్యూటీషియన్ కోర్సు చేయాలంటే.. ముందుగా ప్రాథమిక బ్యుటీషియన్ కోర్సు నేర్చుకోవాలి. ఫీజు రూ. 3,500. వ్యవధి 3 నెలలు. బ్యూటీకేర్‌లో శిక్షణకు టెన్త్ ఉత్తీర్ణత తప్పనిసరి. దీనికి రూ.10,000 ఫీజు చెల్లించాలి. కోర్సు కాలవ్యవధి ఏడాది.

**అనూస్:** బేసిక్ బ్యూటీ కోర్సుతో పాటు స్కిన్ కేర్, ఇండియన్ వెడ్డింగ్ కోర్సు, హెయిర్ స్టైలింగ్ అండ్ హెయిర్ కేర్, మెహిందీ, పర్సనల్‌గ్రోమింగ్, స్కిన్ కేర్, ఆర్మోథెరపీ, స్పా వంటి షార్ట్ టర్మ్ కోర్సులను అందిస్తోంది. పారా మెడికల్, లేజర్ ఎలక్ట్రాలసిస్, వెయిట్ మేనేజ్ మెంట్, అనూస్ ఆర్గానిక్ ప్యాకేజ్ వంటి స్పెషలైజేషన్ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తోంది. ఈ సంస్థలో అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ కాస్మోటాలజీ కోర్సు చేయటానికి రెండు లక్షలు చెల్లించాలి. దీని కాలవ్యవధి రెండేళ్లు. మిగతా స్పెషలైజేషన్ కోర్సులకు కోర్సును బట్టి ఫీజు ఉంటుంది. కనీసం రూ. 30,000. కాలవ్యవధి రెండు నుంచి ఆరు నెలలు. అడ్వాన్స్‌డ్ మానిక్యూర్, పెడిక్యూర్‌తో సహా లేటెస్ట్ అడ్వాన్స్‌డ్ కోర్సులైన కాస్మోటాలజీ, వార్ట్‌రిమూవల్, బ్రెస్ట్‌లిఫ్ట్, లేజర్ ట్రీట్‌మెంట్‌లను అనేక బ్యూటీ స్కూల్స్ అందిస్తున్నాయి.

## అవకాశాలు:

బ్యూటీకేర్ రంగంలోనివారు ఫ్యాషన్, ఆర్ట్ టెక్నిక్స్‌లో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులు, తాజా ట్రెండ్స్‌పై

అవగాహన పెంచుకోవాలి. మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్లు నైపుణ్యాల్ని మెరుగుపరచుకుంటే మరింతగా రాణించవచ్చు. అనుభవం సాధించాక సొంతంగా బ్యూటీ పార్లర్స్, ఫిట్‌నెస్ సెంటర్స్ పెట్టుకోవచ్చు. హెయిర్ స్టైలింగ్, మేకప్‌లో స్పెషలైజేషన్ చేసిన వారికి ఫ్యాషన్ డిజైనింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో మేకప్ ఆర్టిస్టులుగా ఉపాధి లభిస్తుంది. మోడలింగ్ ఏజెన్సీల్లో, స్టూడియోల్లో, హోటళ్లు నిర్వహించే పార్లర్‌లలో అవకాశాలు లభిస్తాయి. కాస్మొటాలజిస్ట్, డెర్మటాలజీ అసిస్టెంట్, బ్యూటీ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్, డ్రై స్పా స్పెషలిస్ట్, ఆరోమ్ థెరపిస్ట్, స్కిన్ కేర్ స్పెషలిస్ట్, ఆక్యుప్రెసర్ థెరపిస్ట్, పిగ్మంటేషన్ స్పెషలిస్ట్, బ్యూటీ ఇండస్ట్రీకి సంబంధించిన ఫ్రీలాన్స్ జర్నలిస్టుగానూ స్థిరపడవచ్చు. నెలకు వేత నం రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకు ఉంటుంది. హెయిర్ స్టైలిస్టుకు రూ.10,000, సీనియర్‌కైతే రూ.25,000 జీతం లభిస్తుంది.